ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 04.12.2025 సమయం : 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మన దేశంలో అధికార పర్యటనకై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కొద్దిసేపటి క్రితం న్యూఢిల్లీ చేరుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం పలికారు.

2. ప్రపంచంలో అస్థిరత్వం ఉన్నప్పటికీ భారత్-రష్యా మధ్య సంబంధాలు మరింత లోతుగా కొనసాగుతున్నాయని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

3. మిజోరం మాజీ గవర్నర్, మాజీ కేంద్ర మంత్రి దివంగత సుష్మా స్వరాజ్ భర్త స్వరాజ్ కౌశల్ ఈరోజు మరణించారు.

4. ఈరోజు నౌకాదళ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైనిక సిబ్బంది ప్రధానాధికారి (CDS) జనరల్ అనిల్ చౌహాన్, నౌకాదళ ప్రధానాధికారి అడ్మిరల్ దినేష్ కె. త్రిపాఠి అమరవీరులకు నివాళులర్పించారు.

**RUSSIAN PREZ VISIT (Early)**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కొద్దిసేపటి క్రితం న్యూఢిల్లీ చేరుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం పలికారు. 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ఆయన పాల్గొంటారు. అధ్యక్షుడు పుతిన్ రేపు ప్రధానమంత్రితో చర్చలు జరపనున్నారు. పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ , ప్రపంచ అంశాలపై ఇరు దేశాల నాయకులు అభిప్రాయాలను పంచుకుంటారు. ఈ సమావేశం సందర్భంగా వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్య

సంరక్షణ, విద్యావేత్తలు, సంస్కృతి, మీడియాకు సంబంధించిన రంగాలతో సహా అనేక ఒప్పందాలపై సంతకాలు జరిగే అవకాశం ఉంది. రష్యా ప్రభుత్వ అధినేత పుతిన్ గౌరవార్థం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విందును ఏర్పాటు చేస్తారు.

**NSD**

## FUR. REV. INDIA-RUSSIA- DEFENCE

ప్రపంచంలో అస్థిరత్వం ఉన్నప్పటికీ భారత్-రష్యా మధ్య సంబంధాలు మరింత లోతు గా కొనసాగుతున్నాయని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈరోజు అన్నారు. రష్యా భారత్ కు ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామి అని ఆయన అభివర్ణించారు. న్యూఢిల్లీలో రష్యా రక్షణ శాఖ మంత్రి ఆండ్రీ బెలౌసోవ్‌తో కలిసి 22వ భారత్-రష్యా సైనిక, సాంకేతిక సహకారం అంతర్ ప్రభుత్వ కమిషన్ మంత్రివర్గ సమావేశానికి సహ అధ్యక్షత వహిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

**బైట్-రాజ్‌నాథ్ సింగ్**

కాగా, రష్యా రక్షణ మంత్రి ఆండ్రీ బెలౌసోవ్ మాట్లాడుతూ ... భారతదేశం-రష్యా సంబంధాలు పరస్పర గౌరవం , స్నేహంతో మరింతగా పెరిగాయని అన్నారు. భారత్ తో భాగస్వామ్యం దక్షిణాసియా ప్రాంతంలో సమతుల్యతకు , ప్రపంచ భద్రతకు కీలకమైన అంశం అని బెలౌసోవ్ అన్నారు.

**NSD**

## FUR REV RS - CENTRAL EXCISE

పార్లమెంటు ఈరోజు సెంట్రల్ ఎక్సైజ్ (సవరణ) బిల్లు , 2025ను ఆమోదించింది . రాజ్యసభ దానిని ఆమోదించి లోక్‌సభకు తిరిగి పంపింది. ఈ చట్టం 1944 సెంట్రల్ ఎక్సైజ్ చట్టాన్ని సవరించడం లక్ష్యంగా పెట్టుకుంది . ప్రత్యేకంగా సిగరెట్లు , చుట్టలు, హుక్కా పొగాకు , నమిలే పొగాకు, జర్దా వంటి పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాలు, సెస్‌లను పెంచడానికి ఈ సవరణ అవసరం అయింది . ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి బిల్లును ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి సీతారామన్ మాట్లాడుతూ...

బైట్ ... సీతారామన్

**NSD**

**GOYAL- INDIA RUSSIA FORUM**

భారత్-రష్యా మధ్య ప్రత్యేక, కీలకమైన వ్యూహాత్మక భాగస్వామ్యం కాల పరీక్ష ను ఎదుర్కొని నిలబడిందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన భారతదేశం-రష్యా వాణిజ్య వేదిక నుంచి గోయల్ ప్రసంగిస్తూ ... ఈ సంబంధం దశాబ్దాలుగా అచంచలమైన సంఘీభావానికి నిదర్శనంగా నిలిచిందని , మారుతున్న ప్రపంచంలోని అస్థిరత్వాలను సహిస్తోందని గోయల్ అన్నారు.

బైట్- పియూష్ గోయల్

కాగా, నాలుగు కార్మిక చట్టాల గురించి గోయల్ చెబుతూ... కార్మికులకు మెరుగైన ఒప్పందాలు లభించడం, మెరుగైన జీతాలు, అధిక జాతీయ కనీస వేతనాలు , కాంట్రాక్టు, గిగ్ కార్మికులకు సామాజిక భద్రత కల్పించడంపై ఈ చట్టాలు దృష్టి సారిస్తాయని మంత్రి అన్నారు.

**NSD**

**NADDA- RUSSIAN COUNTERPART**

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ఈరోజు న్యూఢిల్లీలో రష్యా ఆరోగ్య శాఖ మంత్రి మిఖాయిల్ మురాష్కోతో సమావేశమయ్యారు. ఆరోగ్య రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించామని , ఆరోగ్య రంగంలో ద్వైపాక్షిక సహకారం , భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవడానికి అంగీకరించామని నడ్డా ఒక సోషల్ మీడియా పోస్ట్ లో తెలిపారు. సరసమైన, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ కల్పన దిశగా ముందుకు తీసుకెళ్లడానికి ఇరుపక్షాలు నిబద్ధతతో ఉన్నాయని మంత్రి తెలిపారు.

**NSD**

**SWARAJ KAUSHAL PASSED AWAY**

మిజోరం మాజీ గవర్నర్, బిజెపి ఎంపి బన్సూరి స్వరాజ్ తండ్రి , మాజీ కేంద్ర మంత్రి దివంగత సుష్మా స్వరాజ్ భర్త స్వరాజ్ కౌశల్ ఈరోజు మరణించారు. ఆయన వయస్సు 73

సంవత్సరాలు. మిజోరం మాజీ గవర్నర్ స్వరాజ్ కౌశల్ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విచారం వ్యక్తం చేశారు. స్వరాజ్ కౌశల్ న్యాయవాదిగా , నిరుపేదలకు పాటు పడ్డారని సోషల్ మీడియా పోస్ట్‌లో నరేంద్రమోదీ పేర్కొన్నారు. దేశంలోనే అతి పిన్న వయస్కుడైన గవర్నర్ అయ్యారని, తన గవర్నర్ పదవీకాలంలో మిజోరం ప్రజలపై శాశ్వత ముద్ర వేశా రని ప్రధానమంత్రి అన్నారు. స్వరాజ్ కౌశల్ మృతికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కూడా నివాళులు అర్పించారు.

**NSD**

**CDS - NAVY DAY**

ఈరోజు నౌకాదళ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైనిక సిబ్బంది ప్రధానాధికారి (CDS) జనరల్ అనిల్ చౌహాన్ , నౌకాదళ ప్రధానాధికారి అడ్మిరల్ దినేష్ కె. త్రిపాఠి ఈరోజు న్యూఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు భారత నావికాదళం సాధించిన విజయాలు , పాత్రను గుర్తించడానికి ప్రతి సంవత్సరం నౌకాదళ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1971లో ఇదే రోజున, ఆపరేషన్ ట్రైడెంట్ సమయంలో, భారత నావికాదళం PNS ఖైబర్‌తో సహా నాలుగు పాకిస్తాన్ నౌకలను ముంచివేసింది.

**NSD**

**CEC:**

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ 2026 సంవత్సరానికి ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ డెమొక్రసీ అండ్ ఎలక్టోరల్ అసిస్టెన్స్ కౌన్సిల్ ఛైర్మన్ పదవిని చేపట్టారు. స్వీడన్ లోని స్టాక్ హోం లో జ్ఞానేష్ కుమార్ పదవి బాధ్యతలు స్వీకరించినట్లు అధికారిక ప్రకటన తెలియజేసింది. ఈ కౌన్సిల్ లో భారత్ తో సహా 14 వ్యవస్థాపక సభ్య దేశాలు ఉన్నాయి. ఈ సందర్భంగా జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ...

**BYTE ... CEC**

**MSL/NSD**

**BJP-RAHUL GANDHI**

మన దేశానికి విచ్చేసే ప్రముఖులను కలవడానికి ప్రతిపక్ష నేత అనుమతి లేదని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను బిజెపి ఎంపి సంబిత్ పాత్రా ఖండించారు. లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఈ వ్యాక్యలు బాధ్యతారహితమైనవని , అవాస్తవాలని అన్నారు. రాహుల్ గాంధీ ఇలాంటి ప్రకటనలతో దేశ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని సంబిత్ బాత్రా విమర్శించారు.

**NSD**

**DAY IMD WEATHER**

రాబోయే రెండు , మూడు రోజుల పాటు రాజస్థాన్ , పంజాబ్, చండీగఢ్, హర్యానా, ఢిల్లీలలో చలిగాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. శనివారం వరకు హిమాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, ఒడిశాలో దట్టమైన పొగమంచు అలుముకుని ఉండే అవకాశం ఉంది. దక్షిణ కర్ణాటక , పుదుచ్చేరి, కారైకల్, తమిళనాడు, కేరళ, మాహేలలో రేపు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలియజేసింది. ఈరోజు దక్షిణ భారత రాష్ట్రాలలో ఉరుములు , మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని IMD అంచనా వేసింది. లక్షద్వీప్, ఆగ్నేయ అరేబియా సముద్రం, కేరళ తీరంలో గాలివానతో కూడిన వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ సూచించింది.

**NSD**

**TRIPTI EP-I 04.12.2025**

**RUSSIAN PREZ VISIT (Early)**

Russian President Vladimir Putin arrived in New Delhi a short while ago on a state visit for the 23rd India-Russia Annual Summit. Prime Minister Narendra Modi received him at the airport. President Putin will hold talks with Prime Minister Modi tomorrow. Both the leaders will exchange views on regional and global issues of mutual interest. A number of agreements are expected to be signed, including in areas related to trade, economy, healthcare, academics, culture and media. President Droupadi Murmu will host a banquet in his honour.

<<>>TV/ CB/ 1844

## GOYAL- INDIA RUSSIA FORUM

Commerce and Industry Minister Piyush Goyal today said that the India- Russia relationship, honored as a special and privileged strategic partnership, is time tested and resilient. Addressing the India-Russia Business Forum in New Delhi, Mr Goyal said that this relationship has stood as a testament to decades of unwavering solidarity, enduring the uncertainties of a changing world. He stated that India is a reliable, trusted and forward-looking partner to the world, working to expand trade, creating framework conditions to grow economic partnership.

**BYTE- PIYUSH GOYAL**

Mr Goyal noted that despite global headwinds, India and its economy have demonstrated ability to withstand the challenges and being among the top five economies globally. Highlighting the four labour codes, the Minister said that the codes focus largely on a better deal for the workmen, better salaries, higher national minimum wages and social security for gig workers and contractual.

## NADDA- RUSSIAN COUNTERPART

Union Health and Family Welfare Minister Jagat Prakash Nadda today met with his Russian Counterpart, Mikhail Murashko in New Delhi. In a social media post, Mr Nadda said that they discussed various health sector related issues and agreed to enhance bilateral collaboration and partnership in the health sector. The Minister further said that both sides reaffirmed their commitment to advancing a shared vision of accessibility to affordable and quality healthcare.

## FUR. REV. INDIA-RUSSIA- DEFENCE

Defence Minister Rajanth Singh today said that India-Russia ties continue to deepen despite global uncertainty, describing Russia as India’s time-tested special and strategic partner. He said this in his opening remarks while co-chairing the 22nd India-Russia Inter-Governmental Commission on Military and Military Technical Cooperation ministerial meeting with his Russian counterpart Andrei Belousov in New Delhi. Mr. Singh said that since the signing of the India-Russia Strategic Partnership declaration in 2000, the

bilateral defence cooperation between the two nations has grown significantly.

**Byte-Rajnath Singh**

Meanwhile, Russian Defence Minister Andrei Belousov said, India-Russia relations have deepened with a solid time-proven friendship which is based on mutual respect. He said both nations are bound with very deep traditions. Mr Belousov said bilateral relations between both countries have a strategic character and the partnership with India is a key factor for the balance in the South Asian region and global security.

**BYTE- Andrei Belousov**

**FUR REV RS - CENTRAL EXCISE**

Parliament today passed the Central Excise (Amendment) Bill, 2025 with the Rajya Sabha approving and returning it to the Lok Sabha. The legislation is aimed to amend the Central Excise Act, 1944, specifically to raise excise duties and cess on tobacco products such as cigarettes, cigars, hookah tobacco, chewing tobacco, zarda and scented tobacco. The amendment is required to give the government the fiscal space to increase the rate of central excise duty on tobacco and tobacco products so as to protect tax incidence, after the cess ends. Minister of State for Finance Pankaj Chaudhary moved the bill. Ms Sitharaman said India's total tax incidence on cigarettes is around 53 percent of the retail price. The benchmark rate of WHO is 75 percent. She added that the rate fixation has happened keeping WHO's benchmark, and making sure that cigarettes are not affordable.

**(S/B SITHARAMAN)**

Earlier, participating in the discussion, Pramod Tiwari of Congress expressed concern that the Bill will harm tobacco farmers. He said the Bill should be sent to a parliamentary committee. TMC's Sagarika Ghose opposed the Bill, claiming that raising taxes will not discourage people from consuming tobacco products. She said the government is not taking any steps to control pan masala ads by celebrities. She called for strong public health intervention to address tobacco consumption.

AAP MP Sandeep Kumar Pathak said that excessive taxation is not a solution to curbing tobacco use. M Thambidurai of AIADMK said this Bill is a timely and necessary reform aimed at safeguarding the public health and maintaining revenue stability.

**BJP-RAHUL GANDHI**

On Congress leader Rahul Gandhi's allegations that Leader of Opposition is not allowed to meet visiting dignitaries, BJP MP Sambit Patra said that the statements made by Rahul Gandhi as the LoP are irresponsible and not based on facts. Talking to Media Mr Patra said that Rahul Gandhi tarnish the image of country with such statements.

**SWARAJ KAUSHAL PASSED AWAY**

Former Mizoram governor Swaraj Kaushal, father of BJP MP Bansuri Swaraj and husband of former Union Minister Late Sushma Swaraj passed away today at the age of 73. In a social media post, BJP MP Bansuri Swaraj remembered her father for his affection, discipline, simplicity and patriotism. She also said that his legacy, values, and blessings will be the foundation of every journey ahead. She added that being his daughter is the greatest pride of her life.

Prime Minister Narendra Modi today expressed grief over the passing of former Governor of Mizoram, Swaraj Kaushal. In a social media post, Mr Modi said that Swaraj Kaushal distinguished himself as a lawyer and a person who believed in using the legal profession to improve the lives of the underprivileged. The Prime Minister added that he became the country's youngest Governor and left a lasting impression on the people of Mizoram during his gubernatorial tenure. He also said that Swaraj Kaushal's insights as a Parliamentarian were also noteworthy. Lok Sabha Speaker Om Birla today paid tributes and extended Condolences to the former Governor of Mizoram Swaraj Kaushal on his demise. In a social media post, Mr Birla said in his long public life, the former governor kept the high values of justice, democracy, and national service alive. He said that Swaraj Kaushal's simple, sensitive, and dedicated personality will always remain memorable.

**CDS - NAVY DAY**

Chief of Defence Staff (CDS) General Anil Chauhan and Navy Chief Admiral Dinesh K. Tripathi today laid wreaths at the National War Memorial in New Delhi to mark the Navy Day. On the occasion they honoured the valour and sacrifice of Indian naval personnel. The Navy day is celebrated every year to recognize the achievements and role of the Indian Navy. It was on this day in 1971, during Operation Trident, the Indian Navy sank four Pakistani vessels including PNS Khaibar.

**MANOGYAN** **DP-I** **04.12.2025**

**DAY IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast cold wave conditions over Rajasthan, Punjab, Chandigarh, Haryana, and Delhi for next two to three days. According to IMD, dense fog conditions are likely to prevail over Himachal Pradesh, Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram, Tripura and Odisha till Saturday. The weather agency also informed that heavy rainfall is expected over South Interior Karnataka, Puducherry, Karaikal, Tamil Nadu, Kerala and Mahe tomorrow. The IMD also predicted thunderstorms accompanied with lightning over South Indian states for today.

**<><>ARZOO/DRISHTI/1337**